హైకోర్టు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మృతి

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్‌లోని కోటార్మూర్‌కు చెందిన హైకోర్టు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పొద్దుటూరి రవీందర్ రెడ్డి (63) చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. నెల రోజులుగా రవీందర్ రెడ్డి చెవి ఇన్ఫెక్షన్కు గురై చికిత్స తీసుకుంటూ ఆ ఇన్ఫెక్షన్ బ్రెయిన్‌కు చేరడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి బాగా క్షీణించింది. హైదరాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో ఎంఐసియూలో అత్యంత క్రిటికల్ పొజిషన్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా పొద్దుటూరి రవీందర్ రెడ్డి అంత్యక్రియలు నేడు హైదరాబాదులోని ఆయన స్వగృహం డిసైడ్ ఫామ్ విడోస్, ఎల్లి విస్టాస్ కాలనీ, ప్లాట్ నెంబర్ 43 నుంచి నిర్వహించనున్నారు.



రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-రామారెడ్డి

యాసంగి పంట వరి ధాన్యం దిగుబడి రాకపోవడంతో, కూతురు చదువులు, భవిష్యత్తును ఆలోచిస్తూ, మనస్థాపం చెంది ఓ రైతు తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన బచ్చు బోయిన రాములు (61) భార్య లక్ష్మీ గురువారం వేములవాడ దేవాలయానికి వెళ్ళగా, ఇంట్లో ఎవరు లేకపోవడంతో సీలింగ్ ఫ్యాన్ కు బట్టతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏ ఎస్ ఐ సుభాషిని తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



బుక్‌స్టాల్ వద్ద నోట్‌బుక్కులు కొనుగోలు చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

బుక్‌స్టాళ్లు కిటకిట

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సోమవారం నుంచి స్కూళ్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో బుక్‌స్టాళ్లు కిక్కిరుస్తున్నాయి. నోట్‌బుక్కులు, పుస్తకాలు, స్టేషనరీ కొనుగోలుకు విద్యార్థుల తల్లిదండ్రులు బారులు తీరుతున్నారు. ఆయా తరగతుల వారీగా తీసుకోవాల్సి బుక్కులపై ఇప్పటికే ఆయా విద్యాసంస్థలు వాట్సప్‌గ్రూప్‌లలో వివరాలు పొందుపరుస్తుంటంతో కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. అయితే ధరలు అమాంతంగా పెరిగినట్టు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఫీజుల భారం పెరగగా, నోట్‌బుక్కుల ధరలు పెరగడంతో జేబులు ఖాళీ అవుతున్నాయి.




చెల్లెలి కోసం బుక్కులు కొనుగోలు చేసిన అన్న

ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఉపాధిహామీ కూలీలపై తేనెటీగలు దాడి చేసిన ఘటన ఎల్లారెడ్డి మండలంలోని హజీపూర్ తండా గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సుమారు 12మంది కూలీలకు గాయలై య్యాయి. రోజులగానే శుక్రవారం కూడా ఉపాధిహామీ పనులకు వెళ్లారు. ఈ క్రమంలోనే ఉపాధి హామీ పనులు చేస్తుండగా కూలీలపై ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి.దింతో పలువురు కూలీలు పరుగులు తీశారు.మరి కొందరికి తేనెటీగలు చుట్టుముట్టింది. గాయాల పాలైన అందరికి ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందారు.గాయాలపాలైన వారిలో దేవుల నాయక్, సేవ్య, సరిచంద్, గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిములం సతీష్ హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతూన్న వారికి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.అనంతరం బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు కోరారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాయపడ్డ కార్మికులు

కేసీఆర్.. ప్రతి ఇంటి ఆప్తుడు

- పేదల సంక్షేమం కోసం కేసీఆర్ కంటే గొప్పగా ఎవరూ ఆలోచన చేయలేరు
- బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేదల కోసం చేసేదేమీ లేదు
- మోడీ సొంత రాష్ట్ర గుజరాత్‌లో పెన్షన్ రూ.750 మాత్రమే
- సంక్షేమ దినోత్సవ సంబురాల్లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ(కమ్మర్‌పల్లి)

పేదల సంక్షేమం కోసం కేసిఆర్ కంటే గొప్పగా ఎవరూ ఆలోచన చేయలేరని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల అన్నారు. అందుకే రాష్ట్రంలో సంక్షేమ ఫలం పొందని ఇల్లు లేదని, ప్రతి ఇంటికీ ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం.. బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. బాల్కొండ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా లబ్దిదారులతో జరిగిన సంక్షేమ సంబురాల్లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వృద్ధులకు పెద్ద కొడుకుగా, ఒంటరి మహిళకు అన్నగా, ఆడబిడ్డ పెళ్లికి మేనమామగా, కేసిఆర్ కిట్‌తో అన్ని వర్గాల వారికి ఆసరైతున్నడని తెలిపారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 62వేల మందికి రూ.910 కోట్ల పెన్షన్లు ఇచ్చామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 25వేల మందికి 58 లక్షలు మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. అప్పుడు కేవలం వృద్ధులకు, భర్త చనిపోయిన వారికి, దివ్యంగులకు మాత్రమే రూ.200 చొప్పున ఇచ్చేవారని కానీ కేసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వృద్ధులకు, ఒంటరి మహిళ, వితంతు, బీడీ కార్మికులు, కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, డయాలసిస్ వ్యాధి గ్రస్తులకు నెలకు 2వేలు, దివ్యాంగులకు 3వేలు పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. మోర్తాడ్ సభలో కేసిఆర్ చేత బీడీ కార్మికులకు పెన్షన్ హామీని ఇచ్చారని, తాను అప్పటి ఎంపి ప్రస్తుత ఎమ్మెల్సీ కవితతో కలిసి బీడీ కార్మికుల కోసం పుట్టించిన కార్యక్రమం అని వివరించారు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి కోసం బాల్కొండ నియోజకవర్గంలో 10వేల మందికి రూ.91 కోట్లు ఇచ్చామని తెలిపారు. 5వేల మందికి రూ. 12వేల,13వేల చొప్పున కేసిఆర్ కిట్ అందజేశామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పేదల వైద్య ఖర్చులు నిమిత్తం 8వేల మందికి రూ.38 కోట్లు ఇచ్చామన్నారు. రూ.35 కోట్ల విలువైన గొర్రెల యూనిట్ల ను పంపిణీ చేశామని వివరించారు. బాల్కొండ నియోజకవర్గంలో 7 రెసిడెన్షియల్ పాఠశాలల్లో 3,520 మంది పిల్లలు చదువుతున్నారని అందులో ఒక్కో విద్యార్థికి రూ.లక్ష 25 వేల ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందిస్తున్నమని తెలిపారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ నల్లా నీరు ఇవ్వడం వల్ల ఎండ కాలంలో ఉండే నీటి బిందెల గొడవలు నేడు లేవన్నారు.



కులవృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కు అందజేస్తున్న మంత్రి వేముల

తెల్లారితే కేసిఆర్ ప్రభుత్వాన్ని విమర్శించే బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేదల కోసం చేసేది ఏమీ లేదని విమర్శించారు. వాళ్ల మాయమాటలు నమ్మి మోసపోతే గోస పడతమన్నారు. వాళు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఇక్కడి పథకాలు ఏమీ లేవని వారిని ఎందుకు నమ్మాలో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఇస్తున్న పెన్షన్ 750, ఉత్తర ప్రదేశ్‌లో 500 మాత్రమే, బీహార్‌లో 600 ఇస్తున్నారని వివరించారు. గుజరాత్‌లో పెన్షన్ల కోసం నెలకు 100 కోట్లు ఖర్చు చేస్తుంటే, కేసిఆర్ తెలంగాణలో 1000 కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. పేదల సంక్షేమం కోసం కేసిఆర్ ప్రభుత్వం ఎల్లవేళలా పాటుపడుతుందన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవని తేల్చి చెప్పారు. దేవుడి పేరు మీద, దేశం పేరు మీద యువకులను, మహిళల్ని మభ్యపెట్టే పనులకు పూనుకున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మన సాంప్రదాయంలో భాగంగా ఎప్పటినుంచో బొట్టు పెట్టుకుంటున్నం, దేవుడికి కొబ్బరికాయ కొడుతున్నాం, సత్య నారాయణ స్వామి వ్రతం చేసుకుంటున్నామని ఎవరో వచ్చి ఇప్పుడే కొత్తగా చేస్తున్నట్టు చెప్తే నమ్మొద్దని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. బాల్కొండ నియోజకవర్గ మహిళలే తనకు ఎప్పుడూ అండగా నిలుస్తున్నారని, మహిళల ఆశీర్వాదం అట్లాగే కొనసాగాలని కోరారు.

అంతకుముందు సంబురాల్లో పాల్గొనడానికి వచ్చిన మంత్రికి డప్పు చప్పుళ్లతో, మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఘన స్వాగతం పలికారు. సమావేశంలో పలువురు వృద్ధులను,మహిళలను సంక్షేమ పథకాల లబ్దిదారులను ఆత్మీయంగా పలకరించారు. బాల్కొండ నియోజకవర్గంలో అందుతున్న సంక్షేమ పథకాలు ఆసరా పెన్షన్లు,కళ్యాణ లక్ష్మి,గొర్రెల పంపిణీ తదితర పథకాల కర పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కళ్యాణ లక్ష్మి లబ్ది దారులకు చెక్కులు పంపిణీ చేశారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కుల వృత్తులకు కొత్త పథకం ప్రారంభం...

బిసి కుల వృత్తుల కుటుంబాలకు కేసిఆర్ ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయం కార్యక్రమాన్ని బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి ప్రారంభించారు. అవుసుల, వడ్రంగి, చాకలి, ఆరే కటిక కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఐదుగురికి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం కుల వృత్తులకు భరోసా కల్పించేందుకు ఆర్థికంగా తోడ్పాటు అందించే కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టుకున్నమని మంత్రి వెల్లడించారు. బాల్కొండ నియోజకవర్గంలో ఈ ఏడాది 1000 మందికి, రానున్న రోజుల్లో మిగతా కుల వృత్తుల అర్హులైన లబ్దిదారులకు లక్ష రూపాయల చొప్పున అందజేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ పథకాల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన పలువురు లబ్దిదారులు, నాయకులు

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులది కీలక పాత్ర

- ఎమ్మెల్సీ కవిత
- రూరల్ ఎమ్మెల్యేతో కలిసి జర్నలిస్టు కాలనీకి భూమిపూజ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి గుండారంలో గురువారం జర్నలిస్టు కాలనీకి శంకుస్థాపన చేపట్టారు. చాలా కాలంగా అనేక మంది జర్నలిస్టులు సొంత ఇండ్లు లేక అద్దె ఇళ్లలో ఉంటున్నారని ఆమె గుర్తు చేశారు. జర్నలిస్టులందరికీ ఒకే చోట ఇళ్ల స్థలాలు అందజేస్తున్నామని, 6 నెలల్లో మోడల్ కాలనీని మౌలిక వసతులు కల్పిస్తూ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం 11 ఎకరాలు కేటాయించిందని చెప్పారు. చిరకాల స్వప్నం నెరవేరడంతో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పి ఛైర్మన్ విఠల్ రావు, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్,బిగాల గణేష్ గుప్తా, ఎమ్మెల్సీ విజి గౌడ్, మేయర్ నీతూ కిరణ్, నుడా ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మణ్ రావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, రాజలింగం, జర్నలిస్టులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ కవిత, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

పెండింగ్‌లో ఉన్న రూ.ఆరుకోట్ల బకాయిలు చెల్లించాలి

- తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) డిమాండ్
- కలెక్టర్‌కు, ఎమ్మెల్సీ కవితకు, డీఈవోకు వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈ నెల 12 నుండి బడులు ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యాశాఖ అధికారులు మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎనిమిది కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉంటే, ఏదో కంటి తుడుపు చర్యగా రెండు కోట్లు విడుదల చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులను మభ్యపెట్టడం సరికాదని అన్నారు. పూర్తి బిల్లులు చెల్లించాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టి డీఈవోకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనడానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవితకు తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ గంగాధర్, జిల్లా అధ్యక్షు రాలు చామంతి లక్ష్మి మాట్లాడుతూ మిగిలిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరకొర బడ్జెట్ ఇవ్వడం ద్వారా బడులు ప్రారంభమవుతున్న సందర్భంగా డబ్బులు లేక కార్మికులు విలవిలాలాడుతున్నారని అన్నారు. పూర్తిగా విడుదల చేస్తే గాని చేతిలో డబ్బులు ఉండే పరిస్థితి లేదని అన్నారు. అదేవిధంగా కొత్త మెనూ ప్రకారం వంట చేయలని, ఇప్పుడే బడిబాటలున్న ఉపాధ్యాయులు ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా అధికారులను అడగడం ఏమనగా పూర్తి బడ్జెట్ విడుదల చేస్తేనే గాని వంటకు సాధ్యం కాదు కాబట్టి దీన్ని గమనంలో ఉంచుకొని పూర్తి బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12 తేదీ లోగా పూర్తి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. స్లాబ్ రేటు ఒక విద్యార్థికి 15 రూపాయలు ఇవ్వాలని కోరారు. కార్మికులుగా గుర్తించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వంటషెడ్లు, వంట పాత్రలు తక్షణమే ఇచ్చే ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చామంతి లక్ష్మీ జిల్లా అధ్యక్షురాలు జక్రాన్ పల్లి స్వప్న, కాలూరు వనిత సుజాత, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేపడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ కథనంతో కదలిక.. తొలగిన మురుగు

- మురుగును శుభ్రం చేసిన రెండు జీపీలు



మురుగు తొలిగేలా డ్రయినేజీలను శుభ్రం చేస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-నవీపేట్

నవీపేట్ మండలంలోని నూతన గ్రామపంచాయతీ స్టేషన్ ఏరియాకు మురుగు స్వాగతం అని నవతెలంగాణలో గురువారం ప్రచురితమైన కథనానికి స్టేషన్ ఏరియా కార్యదర్శి నవ్య శ్రీ, నవీపేట్ పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్ స్పందించారు. ఇరు జీపీల సఫాయి కార్మికులను పంపించి డ్రయినేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అంతేకాకుండా రోడ్డుకు అడ్డంగా మురుగు పారెందుకు ఉన్న మిషన్ భగీరథ పైపులో నుండి మురుగునీరు వెళ్ళే విధంగా తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. రెండు పంచాయతీల సరిహద్దు ప్రాంతం ఉండడంతో పట్టించుకోక పోవడంతో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసినందుకు, ప్రమాదాల భారి నుండి తప్పించినందుకు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. మురుగునీరు వెళ్లేందుకు దారి లేకపోవడంతో సమస్య తీవ్రతరమవుతుందని భవిష్యత్తులో ఎమ్మెల్యే సహకారంతో పాలకులు శాశ్వత మరమ్మతులు చేపట్టి సమస్యకు పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



పోలీస్‌స్టేషన్ సిబ్బందితో ఎస్పీ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మండల, పరిసర ప్రాంత గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని ప్రజలకు ఎటువంటి దొంగల భయం లేకుండా రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే అంతర్రాష్ట్ర దొంగలను సులువుగా పట్టుకోవచ్చని సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి జగన్నాథ్ రెడ్డి,ఎస్సై కోనారెడ్డి,ఏఎస్ఐ రాములు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తి దారులకు లక్ష ఆర్థికసాయం దేశంలోనే ఆదర్శం

- స్పీకర్ పోచారం



చెక్కు అందజేస్తున్న స్పీకర్ పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్/జుక్కల్

బీసీ కులవృత్తి దారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేసే పథకం.. దేశంలోనే ఎంతో ఆదర్శంగా నిలవబోతున్నదని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులకు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో సంక్షేమ సంబరాల కార్యక్రమంలో నసురుల్లాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల 10 మంది కుల వృత్తి దారులకు 1 లక్షల రూపాయల చెక్‌ను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందకేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, స్పీకర్ పోచారం మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎక్కడ కుల వృత్తిదారులకు చెక్కులు ఇవ్వలేదని రాష్ట్రంలోనే మొట్టమొదటిగా 10 మందికి 100శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వడంలో బాన్సువాడ నియోజకవర్గం ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, అధికారులు మండల పార్టీ అధ్యక్షుడు పెరకా శ్రీనివాస్ ఎంపీపీ పాల్త్య విఠల్ తదితరులు ఉన్నారు.

జుక్కల్ : బీసీ కులాల వారికి, కుల వృత్తిదారులకు లక్ష ఆర్థిక సాయం పథకాన్ని ఎమ్మెల్యే హన్మంత్ షిండే ప్రారంభించారు. శుక్రవారం నాగల్ గావ్ సర్పంచ్ కపిల్ పటేల్ చేతుల మీదుగా లక్షరూపాయల చెక్కును లబ్దిదారునికి అందించారని జేపిఎస్ హరిష్ తెలిపారు. బీసిలకు కుల వృత్తులకు రాష్ట్రం ప్రభుత్వం ప్రత్యేకంగా లక్ష రూపాయల ఆర్థిక సహయం అందిస్తోందని, అర్హులైన బీసి వృత్తుల వారు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అంతకు ముందు నాగల్ గావ్ గ్రామానికి చెందిన కుమ్మరి విఠల్‌కు బీసీ కుల వృత్తి కింది ఒక లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

సబ్బండ వర్గాలకు.. సంక్షేమం : విప్



ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న విప్

నవతెలంగాణ-కామారెడ్డి(తాద్వాయి)

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు, కుల వృత్తులకు సాయం, గొర్రెల పంపిణీ, కల్యాణలక్ష్మి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్.. సబ్బండ వర్గాలను ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారని విప్ గంపగోవర్ధన్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కామారెడ్డి పట్టణములో సంక్షేమ పథకాల కార్యక్రమంపై సంబరాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించార. అలాగే కులవృత్తుల ఆర్థిక సహాయం కోసం పదిమందికి లక్ష రూపాయల చొప్పున 10 లక్షల రూపాయలు అలాగే బీబీపేట మండలం మాందాపూర్, జనగామకు సంబంధించిన ఇరవై ఒక్క మంది లబ్దిదారులకు పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ప్రభుత్వము చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ తెలంగాణలో జరిగిన అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలోనూ కనిపించదని ఎవరైనా రుజువు చేస్తే ఎలాంటి చర్చ కైనా సిద్ధమే అని సవాలు విసిరారు.

నవతెలంగాణ
నిజామాబాద్
శనివారం 10 జూన్ 2023

కుల వృత్తుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం

ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

కుల వృత్తుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారు అని ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి అన్నారు. పట్టణంలో శుక్రవారం జరిగిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని పి ప్రీ గ్రామానికి 24 గొర్రెల యూనిట్లను మంజూరు చేసినారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు ,రాష్ట్ర మార్క్ ఫైడ్ చైర్మన్ మార గంగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వండిత్ వినీత పవన్ ,ఎంపీపీ పస్కా నరసయ్య, గ్రామ ఉప సర్పంచ్ ఆశాపురం దేవి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి, ఎంపీటీసీ సమర సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈఎంఆర్ఐ108లో ఈఎంటీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నిజామాబాద్

108లో ఉద్యోగాలకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రోగ్రాం మే.నేజర్ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) ఉద్యోగంకోసం బీఎస్‌సీ(బిజడ్‌సీ), బీఎస్‌సీ నర్సింగ్, జీఎన్ఎం, బీఫార్మ, డీఫార్మ, డిఎంఎల్‌టి చేసిన 30ఏండ్లలోపు వారు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 12న నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని ఆస్పత్రిలోగల 108 కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఒర్జినల్ సర్టిఫికెట్లను, ఒక జిరాక్స్ సెట్ వెంట తీసుకుని రావాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 9100799161నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

విలేజ్ బస్ ఆఫీసర్లకు కిట్లు పంపిణీ



కిట్లు అందజేస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఆర్టీసీ సంస్థ నూతనంగా విలేజ్ బస్ ఆఫీసర్లను నియమించగా వారికి కిట్లను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పంపిణీ చేశారు. శుక్రవారం నిర్వహించిన విలేజ్ బస్ ఆఫీసర్ల కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. మాట్లాడుతూ ఒక్కో విలేజ్ బస్ ఆఫీసర్లకు నాలుగైదు గ్రామాల చొప్పున ఎంపిక చేసి అప్పచెప్పడం జరుగుతుందని అన్నారు. ఆ గ్రామాలలో జనాభా ఎంత ఉంది, ఎన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూలు ఉన్నాయి.. ఎంతమందికి ప్రైవేట్ వాహనాలు ఉన్నాయి.. అందులో టూ వీలర్లు ఎన్ని.. ఫోర్ వీలర్లు ఎన్ని ఆటోలు ఎన్ని, ఎంతమంది గ్రామాలనుండి పట్టణానికి వెళ్లగలుగుతున్నారు. వారు సొంత వాహనాల ద్వారానే వెళ్తున్నారా, ఇతర వాహనాల ద్వారా వెళ్తున్నారా, ప్రైవేట్ వాహనాలలో వెళు తున్నారా.. అనే సమాచారాన్ని విలేజ్ బస్ ఆఫీసర్లు సర్వే చేయాలని తెలిపారు. గ్రామస్తులకు ఇంకా ఎటువంటి సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో ఆర్టీసీ ముందుకు వెళుతుందని చెప్పారు. కిట్‌లో బ్యాగ్, ఐడి కార్డ్, టీ షర్ట్, బుక్, అందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం ఉషాదేవి, డిపో మేనేజర్ 1,2 ఆనంద్, వెంకటేశం, ఆర్టీసీ ఉద్యోగులు అంజయ్య, ప్రవీణ్, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

పోడు సాగుదారులందరికీ
హక్కు పత్రాలు ఇవ్వాలి

- సీపీఐఎంఎల్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



మాట్లాడుతున్న నాయకులు

పోడు సాగులో ఉన్న పేదలందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పులను అమలు చేయాలని, రెవెన్యూ భూముల్లో పట్టాదారులపై పెట్టిన కేసులు రద్దు చేయాలని అన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ పట్టణంలో గల టిఎన్జీవో భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి.దేవారం అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు వి.ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు తాహిర్ బిన్ హందాన్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు ఎడ్ల రాములు మాట్లాడుతూ.. జూన్ 24 నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు భూములను కేవలం గిరిజనులకు మాత్రమే పట్టాలు ఇస్తామని ప్రకటించడం ఆహ్వానిస్తున్నామన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు సంఘాలు రైతు కూలీ సంఘాలు వివిధ రాజకీయ పక్షాలు పాల్గొని ఈ తీర్మానాలను ఏకగ్రీవం చేశారని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 19 మండలాల్లో గిరిజనులు, బీసీలు, దళితులు రెవెన్యూ భూమిగా భావించి 13,687 ఎకరాల్లో 3,649 రైతులు అభివృద్ధి చేసుకున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న వారి కుటుంబానికి పదిఎకరాల చొప్పున ఇచ్చారని, 75 గ్రామాలలో 10,059 ఎకరాలలో రెవెన్యూ, అటవీ వివాదాలతోపాటు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. అర్హులైన వారందరికీ పట్టాలు ఇస్తానని హామీ ఇవ్వడమే కాకుండా సర్వేలు జరిపించి దరఖాస్తు స్వీకరించారని తెలిపారు.

నిజాంబాద్ జిల్లాల్లో సిరికొండ, భీమ్గల్,ధర్పల్లి, ఇందల్వాయి, కమ్మర్పల్లి, డిచ్పల్లి, నిజామాబాద్ రూరల్, మండలాల్లో 15 నుంచి 20 ఎకరాలలో సాగులో ఉన్నారరన్నారు. వీరందరూ దరఖాస్తు చేసుకున్నారని, గ్రామ కమిటీల ద్వారా సర్వేలు సైతం జరిగాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది గిరిజనులు ఉంటే ఎనిమిది వేల ఎకరాల పట్టాలు ఇవ్వడానికి లిస్టు తయారు చేసి చేతులు దులుపుకుంటుందని అన్నారు.

సిరికొండ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 532లో 2009లో 166 మంది దళిత, బిసి, మైనార్టీ ప్రజలకు అటవీ రెవెన్యూ ఉమ్మడి సర్వే నిర్వహించి తర్వాత పట్టాలిచ్చిందన్నారు. 2005లో ఇదే మండల పరిధిలో గడుకోల్ గ్రామంలో సర్వేనెంబర్ 100, 102లో 196 మంది దళిత, బిసి, మైనార్టీ, పేదలకు పట్టాలిచ్చారని, వారు సాగు చేసుకోకుండా ఇబ్బందులకు గురి చేయడంలో 2012లో హైకోర్టు తీర్పులో సిరికొండలో రెవెన్యూ పట్టాలు పొందిన భూములను ఉమ్మడిగా సర్వే చేసి అటవీశాఖ అని తేలితే 166 మంది లబ్ధిదారులకు మరో చోట భూమి చూపించిన తర్వాతేనే వీరిని ఖాళీ చేయించాలని, అంతవరకు ఏ మాత్రం వీరిని ఆటంకపరచరాదని స్పష్టం చేసిందన్నారు. ఇలాంటి సమస్యలు పరిష్కరించి అందరికి ఒకేసారి పట్టాలు ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానిస్తుందని అన్నారు. సమావేశంలో పి రామకృష్ణ, ఏఐపికెఎంఎస్ ప్రధాన కార్యదర్శి, ఎస్ సురేష్ జిల్లా అధ్యక్షులు. కె.గంగాధర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జీ.గంగాధర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రజా సంఘాల నాయకులు ముత్తన్న, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు,రమేష్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి,కిషన్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు, నరేందర్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యక్క, పీఓడబ్ల్యూ రమ, పుష్పలత, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

11న కొత్తగూడెం ప్రజా గర్జన సభను విజయవంతం చేయండి : సీపీఐ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఈ నెల 11న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రజా గర్జన బహిరంగ సభ గోడ ప్రతులను స్థానిక ఫిట్టర్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, రైతాంగ, కార్మిక, విద్యార్థి, యువజన, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఏప్రిల్ 14 నుండి మే 15 వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వహించామన్నారు. ముగింపులో భాగంగా కొత్తగూడెంలో ప్రజా గర్జన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని పార్టీ ప్రజాసంఘాల నాయకులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆవిష్కరణలో సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, కే.రాజన్న,అనిల్, రమేష్, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ కలెక్టరేట్ ముట్టడి



కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో ఈనెల 5,6,7న ధర్నా చౌక్ లో మధ్యాహ్న భోజన కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు నిర్వహించామని తెలిపారు. గతంలో ఎన్నోసార్లు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అధికారులను, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోవడంతో కలెక్టరేట్ ముట్టడి చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు ప్రతినెల వేతనం ఇచ్చినట్టుగానే, విద్యార్థులకు భోజనం పెట్టే మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఎందుకు చెల్లించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 12 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన వంటపాత్రలు అడుగులు పోయి అన్నం మాడిపోతుందన్నారు. భావి భారత పౌరులకు ఒక్క రోజుకు ఐదు రూపాయలు మాత్రమే కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కేవలం నెలకు 3000 రూపాయలు చెల్లిస్తామని అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. విద్యా సంవత్సరంలో గుడ్డు, కిరాణా వస్తువుల పెండింగ్ బిల్లు 8 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జూన్ లో ప్రారంభం కానున్న స్కూల్ లలో వంట రూమ్లు పైకప్పులను నిర్మించి బియ్యం, పప్పులు పాడు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, ఇప్పటికైనా కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.నర్సింగరావు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.చక్రపాణి, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.సాయమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు గంగాధర్, స్రవంతి, గంగమణి, సత్యనారాయణ, లలిత, లావణ్య, లక్ష్మీ, జిల్లా వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో వెల్లివిరుస్తున్న సంక్షేమం

- సంక్షేమ సంబురంలో ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

సమైక్య పాలకులు పాపిష్టి పాలనలో సంక్షోభం చవిచూసిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలన వల్ల సంక్షేమం వెల్లివిరుస్తోందని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాలులో శుక్రవారం సంక్షేమ సంబురాలు కార్యక్రమంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ ఇంట్లో సంక్షేమం.. ప్రతీ కంట్లో సంతోషం కనిపించడానికి కర్మ, కర్త, క్రియ కేసీఆర్ అని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలోఅభివృద్ధి జరగని పల్లె ఉందా?.. సంక్షేమ అందని ఇల్లుందా? అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ అంటే ఉమ్మడి పాలకులు ధ్వంసం చేసిన తెలంగాణను రిపేర్ చేస్తున్న జనతా గ్యారేజ్ అని అన్నారు. కేసీఆర్ అంటే సాగు, తాగు నీరిచ్చే బ్యారేజ్ అని అన్నారు. కేసీఆర్ దయతో ఆర్మూర్‌కు వంద పడకల ఆసుపత్రి వచ్చిందన్నారు. 25వేలకు పైగా ఉచిత ప్రసవాలు జరిగాయన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ వ్యాప్తంగా 25వేల మందికి పైగా అనారోగ్య బాధితులకు సీఎం ఆర్ ఎఫ్ సాయం, మరో 5వేల మంది అనారోగ్య బాధితులకు ఎల్ వో సీ లు అందించామని జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఏమైనా కాంగ్రెస్, బీజేపీ నాయకుల అయ్య జాగీరా?. కామారెడ్డిలో షబ్బీర్ అలీ, నిజామాబాద్ లో మహేష్ కుమార్ గౌడ్‌లు జీవితంలో గెలవరని, బీజేపీ నాయకులది చదువురాని సన్నాసుల సంఘంఅని అన్నారు. సంఘానికి అధ్యక్షుడు మోడీ అయితే ఉపాధ్యక్షుడు కిషన్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి తొండిమాటల బండిసంజయ్ కాగా నిజామాబాద్ జిల్లా అష్ట దరిద్రపు ఎంపీ అరగుండు అరవింద్ కార్యదర్శి అని విమర్శించారు. వీరి చదువులు ఫేక్, వ్యవహారం ఫ్రాడ్. చెప్పేది ఫాల్స్ అని, అందుకే ఈ చదువురాని మొద్దులకు తెలంగాణ అభివృద్ధి కనిపించడం లేదని దుయ్యబట్టారు. పసుపుబోర్డు తేకుండా రైతుల గుండెల మీద తన్నిన మోసగాడు ఎంపీ అరవింద్ అన్నారు. ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం లోనైనా అరవింద్ తెచ్చిన నయా పైసా ఉందా? అని ప్రశ్నించారు. ఫేక్ గుజరాత్ మోడల్ వద్దని, కేసీఆర్ ప్రధాన మంత్రి అయితేనే తెలంగాణ పథకాలు దేశమంతా అమలవుతాయని తెలిపారు. తెలంగాణ మోడల్ నచ్చింది కాబట్టే మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ తదితర రాష్ట్రాల ప్రజలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు. కేసీఆర్ అంటే ఒక నమ్మకం. మోడీ అంటే ఒక అమ్మకం. అవినీతికి కాంగ్రెస్ కిటికీలు తెరిస్తే బీజేపీ దర్వాజలు బార్లా తెరిసిందన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, మార్కుఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పండిత్ వినిత పవన్, సీనియర్ నాయకులు డాక్టర్ మధు శేఖర్,పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, ఎంపీపీ పస్కా నరసయ్య, సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యమ ఆకాంక్ష అమలుకు పోరాటాలకు సిద్ధం కావాలి

- పీడీఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఉద్యమ ఆకాంక్ష అమలుకోసం పోరాటాలకు సిద్ధం కావాలని పీడీఎస్‌యూ నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్న దశాబ్ది ఉత్సవాలకు వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా విధానాలపై పీడీఎస్‌యూ, పీవైఎల్, విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గిరిరాజ ప్రభుత్వ కళాశాలలో సెమినార్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, కర్క గణేష్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు బి.కిషన్ మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యోగులు, కార్మిక, కర్షక, ప్రజా పోరాటాల ద్వారా మాత్రమే తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఏ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో, ఆ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా దొరపాలన నడుస్తుందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్ల నిధులు నియమకాలలో ప్రజలకు ఫలాలు అందుతాయని అనుకున్నామని, కానీ వాటికి వ్యతిరేకంగా నేడు పరిపాలన జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలను నీరుగార్చారని తెలిపారు. నియామకాలు మాత్రం సొంత గూటికి చెందిన ఎమ్మెల్యేలకు మంత్రులకు అధికారులకు చెందినయని బడుగు బలహీన వర్గాలకు కలగానే మిగిలాయని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ మీద సిట్ కమిటీవేసి లీకేజీ కి కారణమైనవారిని పక్కనపెట్టడం దుర్మార్గమని తెలిపారు. కోట్లాది రూపాయలతో ప్రాజెక్టుల పేర్లతో కాంటాక్టు పేర్లతో కల్వకుంట కుటుంబానికి పర్సెంటేజీ పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రజల ధనాన్ని సొంత ప్రయోజనాలకు పార్టీ ప్రయోజనాలకు మాత్రమే వాడుతున్నారని ప్రజా ప్రయోజనాలకు నీరు గారుస్తున్నారని అన్నారు. తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలుఎలక్షన్ ప్రయోజనాలే ధ్యేయంగా జరుగుతున్నాయని తెలిపారు. దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల రీయంబర్స్మెంట్, కాస్మోటిక్ చార్జీలు విడుదల కాకపోవడం పేదలను విద్యకు దూరం చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. టిఎస్పిఎస్సి ప్రక్షాళన చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే మరోసారి అసెంబ్లీని, ప్రగతి భవన్‌ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నిజమబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ కళాశాల నాయకులు కావ్య, శైలజ, నాగేష్, రంజాన్, వసీమ్, సలీమ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-ఎడపల్లి



నోటీసు అందజేస్తున్న నాయకులు

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం(జేఏసీ) ఆధ్వర్యంలో ఈనెల 21నుంచి మండల కేంద్రం వారీగా సమ్మె నిర్వహిస్తున్నట్లు జేఏసీ ఎడపల్లి మండల కన్వీనర్ జంగం గంగాధర్ తెలిపారు. సమ్మె విషయమై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధకు, ఎడపల్లి ఎంపీడీవో గోపాలకృష్ణకు శుక్రవారం వేరువేరుగా నాయకులు వినతిపత్రం సమర్పించారు. గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మనెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ను ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు బిల్ కలెక్టర్ సహాయ కార్యదర్శిగా నియమించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 21న సమ్మె చేపడుతున్నట్టు తెలిపారు. పీఆర్సిని నిర్ణయించాలని, బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి నెలకు 19 వేల రూపాయల వేతనం చెల్లించాలని అన్నారు. జీవో నెంబర్ 51 విడుదలకు ముందు పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుంట సంతోష్, జే పద్మ, రాధా, మహేష్, గంగమని అబ్బవ్వ పాల్గొన్నారు.

అనుమతి లేని, నిబంధనలు పాటించని స్కూల్స్‌పై చర్యలు తీసుకోండి

- పీడీఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ నగరంలో అనుమతి లేని కనీస నిబంధనలు పాటించని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ... నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలను పాటించ కుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఉన్నాయని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే అడ్మిషన్స్ తీసుకుంటున్నారని, పేరెంట్స్ కమిటీల అనుమతి లేకుండానే స్కూల్ ఫీజులు విపరీతంగా పెంచారని, డొనేషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. చాలా విద్యాసంస్థలలో ఫైర్ సేఫ్టీ, ఆట స్థలాలు లేవని అన్నారు. ఈఅకడమిక్‌లో రెన్యూవల్ కానీ ప్రైవేట్ విద్యాసంస్థల్లో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మనోజ్, విజయ్, రంజిత్ ,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు జీవన భృతి వెంటనే ఇవ్వాలి

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్ యూనియన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీడీ కార్మికులకు జీవన భృతి వెంటనే ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శివాజీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గెలిస్తే తెలంగాణలో ఉన్న బీడీ కార్మికులందరికీ నెలకు 1000 జీవనభృతి ఇస్తానని వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి అయిన తరువాత కేసీఆర్ మర్చిపోయారన్నారు. 2014 ఫిబ్రవరి 28 నాటికి పీఎఫ్ నెంబర్ ఉన్నవారికి మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఈ నిబంధన వల్ల చాలామందికి జీవనభృతి రావటం లేదన్నారు. ఆంక్షలు లేని జీవనభృతి అందరికీ ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేసిన ఫలితంగా రాష్ట్ర మంత్రివర్గం 2019 సెప్టెంబర్ 17న 2014 ఫిబ్రవరి 28 కటాఫ్ తేదీని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకొని నాలుగు సంవత్సరాలయిన ఇప్పటివరకు జీవన భృతి ఇవ్వలేదని ఆరోపించారు. సమావేశంలో వీణాం జిల్లా ప్రధాన కార్యదర్శి జేపీ గంగాధర్, గోదావరి, సాయమ్మ లక్ష్మి ,రూప ,గంగుబాయి తదితరులు పాల్గొన్నారు

దశాబ్ది ఉత్సవాలు జరుపుకునే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు : బీజేపీ

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు జరుపుకునే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని బోధన్ నియోజకవర్గ బిజెపి నాయకులు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి అన్నారు .శుక్రవారం బోధన్ పట్టణంలోని మేడపాటి ప్రకాష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిరుపేదలకు కట్టించారని దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నారా? రైతులకు లక్ష రుణమాఫీ చేశారని ఉత్సవాలు జరుపుకుంటున్నారా? యువకులకు ఉద్యోగాలు ఇచ్చారని జరుపుకుంటున్నారా? డ్వాక్రా మహిళలకు వడ్డీ మాఫీ చేశారని ఉత్సవాలు జరుపుకుంటున్నారా? గొర్రెల పంపిణీ పూర్తి స్థాయిలో చేశామని ఉత్సవాలు జరుపుకుంటున్నారా? లేదా ఎస్సీలకు మూడెకరాల భూమి ఇచ్చామని ఉత్సవాలు జరుపుకుంటున్నారా అని నిలదీశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి గట్టి సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఈనెల 13న కేంద్రం మాజీ మంత్రి ప్రకాష్ జగదేకర్ బోధన పట్టణానికి వస్తున్నారని కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు సుధాకర్ చారి తదితరులు పాల్గొన్నారు

అహంకారంతో కాంగ్రెస్ నాయకులపై కవిత విమర్శలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి
- పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్బిన్ హందాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

అహంకారంతో కాంగ్రెస్ నాయకులపై కవిత విమర్శలు చేయడం సరైనది కాదని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎడపల్లి మండలంలో కవిత మాట్లాడుతూ.. సుదర్శన్ రెడ్డి తన సొంత గ్రామంలో 20, 30 పెన్షన్లు ఇవ్వలేదని ఆరోపించారన్నారు. కవిత ఈ మధ్య లిక్కర్ స్కాంలో ఒత్తిడికి గురై జ్ఞాపకశక్తి లేక వాస్తవాలను మర్చిపోయిందేమో అని విమర్శించారు. ప్రతి గ్రామంలో ఇంట్లో ఇద్దరూ ఉంటే ఇద్దరికీ పెన్షన్ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కానీ టిఆర్ఎస్ నాయకులు వారి సొంత అనుచరులకు, కుటుంబ సభ్యులకు మాత్రమే పనులు చేసుకుంటారని, కవిత కమిషన్ల కోసం తన సొంత ఊరులోఉన్న సిమెంటు రోడ్లపైనే రోడ్లు వేసిందని, పెన్షన్‌తోపాటు సాగునీరు, తాగునీరు అందేలా చేసిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. కవితకు సుదర్శన్ రెడ్డికి నక్కకు నాగలోకానికి మధ్య ఉన్న తేడా ఉందని తెలిపారు. ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్లు చేసి నియోజకవర్గాన్ని జిల్లాలో ఆదర్శంగా నిలిపారని అన్నారు. పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కి చిన్న పదవి ఉందని కవిత మాట్లాడిందని ఎందుకంటే కవితకు పదవుల విలువ తెలియదని, అప్పనంగా తండ్రి ఆశీస్సులతో ఎంపీ అయిందని మళ్లీ ప్రజలు ఓడిస్తే ఎమ్మెల్సీ అయ్యారని తెలిపారు. పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్బిన్ హందాన్ మాట్లాడుతూ.. జిల్లాలో సాగునీటి రంగంలో నిజాంసాగర్ ఆధునీకరణ, రిజర్వాయర్లు, మెడికల్ కళాశాల ఏర్పాటు జిల్లా ప్రజలు మర్చిపోలేరని అన్నారు. ఎడపల్లి మండలంలో 57 సంవత్సరాలు నిండిన ఎంతో మంది పెన్షన్ల అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్‌లు రద్దు చేశారని, మైనారిటీలకు ఇప్పటివరకు లోన్లు ఇవ్వలేదని, నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూసివేసి అందులో ఉన్న కార్మికులను రోడ్డున పడేసారని, కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీకి ఉన్న 16 వేల ఎకరాల భూమిని పేదలకు పంచిందన్నారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ మాట్లాడుతూ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పేరు దేశంలో మారుమూల గ్రామాల్లోకి కూడా వెళ్లిందని అన్నారు. కవిత జిల్లాకు మహిళా కళాశాల తేలేదని, బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించలేదని, యూనివర్సిటీ అభివృద్ధి కొరకు 100 కోట్లు ఇస్తానని ఇవ్వలేదని, తెలంగాణ యూనివర్సిటీలో గొడవలను అదుపులో పెట్టలేదనిఅన్నారు. బీసీ నాయకుడైన మహేష్ కుమార్ గౌడ్ గారినీ కించపరుస్తూ మాట్లాడినందుకు కల్వకుంట్ల కవిత బీసీలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముప్పా గంగారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాజ నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు అన్‌అంతి రెడ్డి రాజ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రతిభ చూపిన మున్నూరుకాపు విద్యార్థులకు, రామారెడ్డి మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో, మండలంలోని రెడ్డి పేటలో శాలువాతో సన్మానించి, జ్ఞాపికను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... విద్యార్థి దశ చాలా కీలకమైనదని, కష్టపడి చదివి, ఉన్నత శిఖరాల్లో స్థిరపడాలని, తల్లిదండ్రులకు, ప్రాంతానికి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యక్షులు బండి ప్రవీణ్, గౌరవ అధ్యక్షులు తోట భూమయ్య, ప్రచార కార్యదర్శి బండి ప్రవీణ్, కాల శ్రీనివాస్, గోపు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మానించిన కులస్తులు

పాఠ్యపుస్తకాలు అందజేత

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న పాఠ్యపుస్తకాలను శుక్రవారం ప్రజాప్రతి నిధుల చేతుల మీదుగా మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాధా బలరాం, జడ్పీటీసి శంకర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సాయికుమార్, గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, ఎంపీటీసీ సభ్యులు తూర్పు రాజు, పత్తి శ్రీనివాస్, ఎంఈఓ సేవ్ల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

యువకుడి మిస్సింగ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగరెడ్డిపేట్‌కు చెందిన కుర్మాకృష్ణ (25) అనే వ్యక్తి అదృశ్యమయినట్లు పోలీసులు ఫిర్యాదు అందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లింగరెడ్డిపేట్ లో నివాసం ఉంటున్న కుర్మా కృష్ణ సోమవారం ఇంటినుండి బయటకి వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి రాలేదు. ఫోన్ చేసినా స్విచ్ఛాఫ్ అని వస్తుంది. స్నేహితులు, బంధువుల వద్ద తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీనితో అతని కుటుంబ సభ్యులు (మామయ్య కుర్మా మల్లయ్య) ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్. ఐ గణేష్ తెలిపారు.



కుర్మాకృష్ణ(ఫైల్)

9 ఏండ్లల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు

- మరోసారి ఆదరిస్తే మరిన్ని పథకాలు : ఎమ్మెల్యే హన్మంత్‌షిండే



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నవతెలంగాణ-మద్నూర్

ప్రత్యేక రాష్ట్ర సాధన అనంతరం తొమ్మిదేండ్లల్లో బీఆర్ఎస్ హయాంలో సీఎం కేసీఆర్ ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు చేశారని, దీంతో ప్రతి కుటుంబం ఏదో ఒక పథకంతో లబ్దిపొందిందని ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా మద్నూర్ మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి సంక్షేమ సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరొక్కసారి ఆదరించి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

పెన్షన్ వస్తుంది.. డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వండి

కాగా కార్యక్రమంలో ఓ ఒంటరి మహిళ మాట్లాడారు. ప్రభుత్వం పెన్షన్ ఇస్తుందని, కానీ తనకు ఉండేందుకు ఇల్లు లేదని, డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయాలని కోరింది. దీంతో స్పందించిన షిండే అర్హులందరికీ ఇండ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం భోజనాలు చేపట్టగా.. వచ్చిన వారందరికీ అన్నం సరిపోక ఖాళీ ఇస్తరాకులు పట్టుకొని మహిళలు ఎదురుచూశారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో సాయాగౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫెదర్ రాజు, మద్నూర్ ఎంపీపీ వాగుమారే లక్ష్మీబాయి, మండల జెడ్ పి టి సి అనిత, స్థానిక సర్పంచ్ సురేష్, మద్నూర్ సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, డోంగ్లి సింగల్ విండో చైర్మన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ రామ్ పటేల్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ దిగంబరావ్ పాటిల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ గంగాధర్, ఆయా మండలాల ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు, మద్నూర్ తహసీల్దార్ అనిల్, ఎంపీడీవో రవి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలే

- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

ప్రజల ఆంక్షలు నెరవేర్చని ప్రభుత్వం శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం సిగ్గుచేటు అని, వేడుకలు నిర్వహించే హక్కు లేదని సిపిఎంఎల్ ప్రజాపంథ మండల కార్యదర్శి గొల్ల పరమేష్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. లింగంపేట్ మండల కేంద్రంలో ప్రజాపంథా రాష్ట్ర ఏడవ మహాసభ పిలుపు మేరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసిందని నిరుద్యోగాన్ని పెంచిందని ఐదు లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని చెప్పిన కేసీఆర్ క్రమబద్దీకరణ చేయడంలో విఫలమయ్యాడని అన్నారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బాలరాజు సహాయ కార్యదర్శి ప్రకాష్ నారాయణ, సాయిలు, రాములు, గంగ మల్లు, గంగయ్య, బాలయ్య, గంగమణి, రూప్ సింగ్, పోచయ్య, రమేష్, రాజు , తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,లి ఎల్లారెడ్డి నందు పాల కవర్గ సమావేశం సంఘ అధ్యక్షులు ఎగుల నర్సింలు అధ్య క్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మార్చ్ ఏప్రిల్, మే నెలల జమ ఖర్చులు, దీర్ఘకాళిక కొత్త రుణాలు మంజూరు చేయాలని, పంట రుణమాఫీ ఒకేసారి ఇవ్వాలని పై అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు మత్తమాల ప్రశాంత్ గౌడ్, డైరెక్టర్లు మర్రి సూర్య ప్రకాష్, పౌలయ్య, ఎంగల బాలరాజు, లంబాడి లక్ష్మణ్, చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, నాగం గోపిక్రిష్ణ, పార్దే నారాయణ నర్ల నర్సింలు, సిఈఓ విశ్వనాథం, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశమైన సొసైటీ పాలకవర్గం

ప్రతి ఇంటికీ ఓ పథకం

- ఒక్కో ఇంట్లో ఇద్దరు, ముగ్గురు సంక్షేమ లబ్ధిదారులు
- సంక్షేమ సంబరాల్లో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- స్పీకర్‌గా మళ్లీ గెలిచి చరిత్ర తిరగరాస్తారు : భాస్కర్‌రెడ్డి



మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, నసురుల్లాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని, ఒక్కో ఇంట్లో ఇద్దరు నుంచి ముగ్గురు కూడా వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందారని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. దేశంలోనే అత్యధికంగా ఇండ్ల నిర్మాణం బాన్సువాడలో జరిగాయని ఈ సందర్భంగా స్పీకర్ తెలిపారు. ఇందుకు సీఎంకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇక స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి మరోసారి బాన్సువాడ నుంచి విజయబావుటా ఎగరవేస్తారని డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. స్పీకర్ పదవిలో ఉన్నవారు ఓడిపోతారనే మాటను తిరగరాస్తారని, గెలుపొంది చరిత్ర సృష్టిస్తారని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గంలోని నస్రుల్లాబాద్ మండలం బొమ్మన్‌దేవ్‌పల్లి చౌరస్తాలోని వెంకటసాయి స్కూల్ ఆవరణలో శుక్రవారం 'తెలంగాణ సంక్షేమ సంబురాలు' జరిగాయి. నస్రుల్లాబాద్ మండలంలోని సంక్షేమ లబ్దిదారులతో ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అమరవీరుల నమూనా స్థూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు అందించే లక్ష రూపాయల నగదు సాయాన్ని బాన్సువాడ నియోజకవర్గంలో మొదటిసారిగా పోచారం లబ్ధిదారులకు అందించారు. సభ అనంతరం యాదవ లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. అంతకముందు లబ్ధిదారులను ఉద్దేశించి స్పీకర్ మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. సంక్షేమ సంబురాల అమలులో ఈ రోజు జరుగుతున్న సమావేశం రాష్ట్రంలో ఒక నమూనా అని తెలిపారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు. నస్రుల్లాబాద్ మండలంలో రైతుబంధు, 4,289 మందికి పెన్షన్లు, 183 మందికి రైతుబీమా, 764 డబుల్ బెడ్ రూం ఇళ్ళు, 1050 మందికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, 1,330 మందికి కేసీఆర్ కిట్, 275 మందికి న్యూట్రీషన్ కిట్, 636 మందికి గొర్రెలు, 191 మందికి సీఎంఆర్ఎఫ్, నాయి బ్రాహ్మణులు, రజకులు 27 మంది, మొత్తం 18,630 మందికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని గణంకాలతో వివరించారు. మండలంలో 95 శాతం మంది ప్రభుత్వ పథకాల లబ్ధిదారులేనని తెలిపారు. కొన్ని ఇండ్లలో రెండు, మూడు పథకాల లబ్ధిదారులు కూడా ఉన్నారని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు లేరని అన్నారు. గతంలో వానాకాలం వచ్చి ందంటే పెట్టుబడుల కోసం రైతులు ప్రయివేటు వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చేవారని వివరి ంచారు. రైతుబంధు వచ్చిన తరువాత రైతులకు పెట్టుబడుల సమస్య తీరిందని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు ప్రపంచంలో ఎక్కడా లేవని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో 66,670 మంది రైతులకు ప్రతి సీజన్ కు రూ. 100 కోట్ల రైతుబంధు అందుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల పథకం దేశానికే ఆదర్శమని స్పీకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో బాన్సువాడ నియోజకవర్గానికి 11,000 ఇండ్లు మంజూరు అయ్యాయని వివరించారు. ఇప్పటికే 7,000 ఇళ్ళ నిర్మాణం పూర్తయి గృహ ప్రవేశాలు కూడా అయ్యాయని తెలిపారు. ఇందులో 4000 ఇండ్లు కాంట్రాక్టర్ల ద్వారా కట్టిస్తే మిగతా 7000 ఇళ్ళను లబ్ధిదారులే కట్టుకున్నారని చెప్పారు. గ్రామాలలో ఇంటి స్థలం లేని పేదలకు ప్రభుత్వ స్థలం అందజేస్తామని, అందులో స్వంతంగా ఇల్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షల ఇంటి పథకం మంజూరు చేస్తామని వివరించారు. బీసీ కులాలలోని చేతి వత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల నగదు సాయం అందజేస్తుందని, అర్హులు ఈనెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విడతల వారిగా అందరికీ ప్రభుత్వ సహాయం అందుతుందని చెప్పారు. జూన్ 26న గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందజేస్తామని తెలిపారు. పేదలు తక్కువ ఖర్చుతో వివాహాలు చేసుకోవడానికి బాన్సువాడ నియోజకవర్గంలో 100 జనరల్ ఫంక్షన్ హాల్స్ కడుతున్నామని ప్రకటించారు. ఇందులో కిరాయి రోజుకి కేవలం అయిదువేల రూపాయలు మాత్రమేనని తెలిపారు.

స్పీకర్ చరిత్ర తిరగరాస్తారు.. : పోచారం భాస్కర్‌రెడ్డి

పేదింటి ఆడబిడ్డకు మేనమామలాగా సీఎం కేసీఆర్ లక్షా నూటపదహార్లు ఇస్తే, తక్కువ ఖర్చుతో పెళ్ళిలు చేసుకోవడానికి సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి 100 జనరల్ ఫంక్షన్ హాల్‌లు కట్టిస్తున్నారని అన్నారు. స్పీకర్ పదవిలో ఉన్న వారు పరాజయం పొందుతారు అనే మాటను పోచారం తిరగరాస్తారని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలిచి చరిత్ర తిరగరాస్తారని అన్నారు.

కలెక్టర్ జితేష్‌వి పాటిల్ మాట్లాడుతూ.. బాన్సువాడ ఆసుపత్రికి దేశంలోనే జాతీయ అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఎస్పీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. 1989 లో తాను తొలిసారిగా ఎస్ఐ హోదా బాన్సువాడ ప్రాంతంలో పని చేసానని గుర్తు చేశారు. అప్పటికి ఇప్పటికి బాన్సువాడ నియోజకవర్గం ఎంతో అభివద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్ శోభ రాజు, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు డి అంజిరెడ్డి, ఆర్‌డీఓ రాజా గౌడ్, డీఎస్పీ జగన్నాథ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలం లోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో ప్రాథమిక పాఠశాల శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎం.ఈ.ఓ యూసఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులై ఉపాధ్యాయులు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని తెలిపారు. విశాలమైన ఆట స్థలం కలదని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు ,రాములు , సి.ఆర్. పి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండలంలోని వడ్లం గ్రామాలలో బడిబాట కార్యక్రమం కొనసాగుతుందని ప్రదనోపాధ్యాయులు రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ అందరికి విద్య ప్రభుత్వ బాధ్యత అనే ఆలోచనతో ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించడానికి పిల్లల తల్లితండ్రులు వెనకాడవద్దని సూచించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో పాటు ఉచిత స్కూల్ యూనిఫామ్ లను అందిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి తమ పిల్లల భవిషత్తుకు బంగారు బాటలు వెయ్యలాని వారు కోరారు. ప్రభుత్వ బడుల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య ద్వారా 100 శాతం ఉతీర్ణతను సాధిస్తున్న ఘనత ప్రభుత్వ పాఠశాలలకే దక్కుతుందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రత్యేకతలతో కూడిన కరదీపికలను పాఠశాల ఉపాధ్యాయులు విడుదల చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. బడిబాట కార్యక్రమం ఈ నెల 3 నుండి 17 వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్ బాడిబాటలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

దేశానికి ఆదర్శంగా పథకాలు

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-తాడ్వాయి

సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తాడ్వాయి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా తాడ్వాయి శభరిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అక్కడి నుంచి ర్యాలీతో బోనాలతో ఊరేగింపుగా వచ్చారు. కాగా తాడ్వాయి మండలంలో ఇప్పటి వరకు ఆయా పథకాల్లో లబ్ధి పొందిన వారు సభకు వచ్చారు. అనంతరం తాడ్వాయి మండలంలో సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాల ను ఎస్సీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు నివేదికను చదివి విన్పించారు. అనంతరం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడారు. ఆరు దశాబ్దాలు అణచివేతకు గురైన తెలంగాణ నేడు ప్రగతి పథంలో పయణిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడన్నారు. అలాగే తెలంగాణ ఆకాంక్షలు అయిన నీళ్లు, నిధులు, నియామకాలకు అనుగుణంగా నిత్యం శ్రమిస్తున్నాడని గుర్తు చేశారు. ప్రతీ ఊరిలో చెరువుల నిర్మాణాలు చేపట్టి పంటలు సస్యశ్యామలం అయ్యేలా కృషి చేస్తున్నారని తెలిపారు. విద్య రంగంలో చేస్తున్న కృషి వల్ల నేడు అనేక మంది పేద విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. వైద్య రంగంలో గణనీయమైన మార్పులు తెచ్చారని గుర్తు చేశారు. పదేళ్లలోనే తెలంగాణ చేసిన అభివద్ధిని చూసి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. కొంత మంది దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుంటే విమర్శిస్తున్నారని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఎవరెన్ని మాట్లాడినా సంక్షేమ చర్యలు ఆగవని ఆయన అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు మన తలరాతలు మార్చేవని.. అండగా నిలబడే నాయకులను ఆదరించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తాడ్వాయి సర్పంచి సంజీవులు, ఎఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్గం సాయిరెడ్డి, ట్రైనీ కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, సొసైటీ చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మద్ది మహేందర్ రెడ్డి, ఎంపీపీ కొడి రవి, వైస్ ఎంపీపీ మూదాం నర్సింలు, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రమేష్ రావు, మండల అభివద్ధి అధికారి రాజీవ్ర్, ఎమ్మార్వో వెంకటేష్ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేందర్

జిల్లా ధరణి టెక్నికల్ అసోసియేషన్ ఎన్నిక

- అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా ధరణి టెక్నికల్ అసోసియేషన్ అధ్యక్షునిగా పోతరాజు లింగం ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శుక్రవారం జిల్లా ధరణి టెక్నికల్ అసోసియేషన్‌ను ఎన్నుకున్నారు. లింగంపేట్ మండలం ఎమ్మార్వో కార్యాలయం పనిచేస్తున్న పోతరాజు లింగంను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలో 24 మండలాల్లో ధరణి పోర్టల్ సేవలను ప్రజలకు అందిస్తున్న ధరణి టెక్నికల్ స్టాఫ్ నూతన కార్యవర్గాన్ని డిస్టిక్ కో ఆర్డినేటర్ ఐ. బాపురావు గౌరవ అధ్యక్షుని ఆధ్వర్యంలో ఎన్నిక చేపట్టారు. ఉపాధ్యక్షులుగా అల్లేశ్వరం మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఇ.అజయ్ కుమార్, సహాయ కార్యదర్శి యం. డి ఫేరోజ్, కోశాధికారిగా కామటి భరత్ కుమార్, సహాయ కోశాధికారి ఈగ మనిదీప్ రెడ్డి తదితరులను ఎన్నుకున్నారు.



ఎన్నికైన కార్యవర్గం

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి



రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-దోమకొండ

రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే సీడ్స్ డీలర్‌లపై కఠిన చర్యలు తప్పవని స్పెషల్ టాస్క్ టీమ్ ఏడిఏ రత్న అన్నారు. దోమకొండ మండల కేంద్రంలో విత్తనాల దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ రత్న మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను విక్రయించలాని, రైతులు కొనుగోలు చేసిన విత్తనాల బిల్లు రషీద్ లు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో లు అనిల్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బోనాల పండుగ



బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం గ్రామస్తులు గ్రామ దేవతలకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. పరమళ్ళ గ్రామంలో గ్రామ దేవతలైన పోలేరమ్మ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ పెద్దమ్మ దుర్గమ్మ లకు గ్రామస్తులంతా కలిసి ఇంటింటికీ బోనాలు తీసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

స్పౌజ్ బదిలీలు చేపట్టండి

- ఎమ్మెల్సీ కవితని వేడుకున్న మహిళా ఉపాధ్యాయినులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్‌లోని క్యాంపు ఆఫీసులో స్పౌజ్ ఫోరం సభ్యులు ఎమ్మెల్సీ కవితని కలిసి (ఎస్ జి టి, పి ఈ టి), బాషా పండితులు మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్, మిస్సింగ్ స్పౌజ్ బదిలీలను చేపట్టాలని వినతి పత్రం శుక్రవారం సమర్పించారు. కవిత తక్షణమే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్యను సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని కోరారు. మొదటి నుండి తమకు అండగా ఉండి ధైర్యం చెప్పి స్పౌజ్ సమస్యను పలుమార్లు ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లినందుకు కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత జనవరిలో ప్రభుత్వం కేవలం 615 స్కూల్ అసిస్టెంట్ స్పౌజ్ బదిలీలను మాత్రమే జరిపిందని, ఇంకా మిగిలిన 1500 ఎస్ జి టి, భాషపండితులు, పీఈటి ల స్పౌజ్ బదిలీల విషయాన్ని ముఖ్యమంత్రి ఎదొష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా జరిపించాలని ఎమ్మెల్సీ కవితని మహిళా ఉపాధ్యాయినులు వేడుకున్నారు. ఇందులో మెజారిటీ బాధితులు మహిళ ఉపాధ్యాయినిలే ఉన్నారనీ, వారు ప్రతిరోజు కుటుంబాన్ని వదిలిపెట్టి వందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ తీవ్ర శారీరక, మానసిక ఆందోళనకు లోనవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు ఆమె సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో రాజేశ్వరి, మనోజ, వందన , గౌతమి, పర్వీనా ,నరేష్,రాజు, స్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేత

ఉచిత పాఠ్యపుస్తకాలు ఆవిష్కరణ

నవతెలంగాణ-రెంజల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయగా వాటిని శుక్రవారం ఎంపీపీ రజిని కిషోర్, జడ్పిటిసి మేక విజయసంతోష్, సర్పంచ్ మరల షికారి రమేష్ కుమార్ ఆవిష్కరించారు. మండలానికి 25,400 పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉండగా, 24,230 మాత్రమే వచ్చాయని, మిగతా 1,170 పుస్తకాలు పెండింగ్‌లో ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. పాఠశాలలు ప్రారంభంలోపు పెండింగ్‌లోఉన్న పుస్తకాలు కూడా రావచ్చునని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు సోమలింగంగౌడ్, సాయి రెడ్డి, ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

జీ కన్వెన్షన్ హాల్ లో స్థానిక ఎమ్మెల్సీ కవిత, టిఎస్ఆర్టిసి చైర్మన్, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నియోజకవర్గంలో గల ఏడు మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చేయడం చెక్కులు శుక్రవారం పంపిణీ చేశారు. మల్యాపూర్ తండాలో ఐదుగురి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ అనుష ప్రేమ్ నాయక్ ,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్ , మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,గ్రామ ఉపసర్పంచ్ మొతి, పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్, వార్డు సభ్యులు కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందని ఇల్లు ఉంటే రాజీనామా చేస్తా

- ఎమ్మెల్యే షకీల్

నవతెలంగాణ-బోధన్/నవీపేట్

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బోధన్ నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి గడపగడపకు అందిస్తున్నామని, ఒకవేళ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని ఇల్లు ఉంటే తాను రాజీనామా చేస్తానని బోధన్ ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని అప్నా ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సంక్షేమ సంబరాలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని దాంతో రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి గాంచిందని అన్నారు. తాగునీటికి శాశ్వత పరిష్కారం, రైతు సమస్యలు పరిష్కారానికి కృషి చేసిన మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. 50 వేల కోట్లతో ప్రారంభించిన మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి తాగునీరు అందిస్తున్నామని, బీడీ కార్మికులకు 2వేలు గౌరవ వేతనం ఇస్తున్నామని, ప్రతి విద్యార్థికి ఉచిత విద్య అందిస్తూ అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో వంద దళిత కుటుంబాలకు దళిత బంధు ద్వారా స్వయం ఉపాధి కల్పించామన్నారు. అలాగే ఎంబీసీ కులాలకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



బోధన్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్



నవీపేట్‌లో..

అలాగే నియోజకవర్గంలో 1200 మందికి ఇండ్ల స్థలాలు ఇస్తున్నామని జూలై 2 నుంచి ప్రారంభమయ్యే గృహలక్ష్మి పథకంలో ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు అందిస్తున్నామన్నారు. గర్భిణీలకు పౌష్టికాహారం కోసం 13వేలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆర్థిక సహాయం చేక్కులను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ రజిత యాదవ్,ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ , టీఆర్ఎస్ ముఖ్య ప్రతినిధి బుద్ధి రాజేశ్వర్, ఎంపీపీ బుద్దె సావిత్రి, డీసీసీబీ డైరెక్టర్లు గంగారెడ్డి, శరత్, జడ్పీటీసీ లక్ష్మీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ , పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, తహసీల్దార్ వరప్రసాద్, మమత రైతులు పాల్గొన్నారు.

నవీపేట్: తెలంగాణ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులకు ప్రవేశపెట్టిన రెండు వేల పింఛన్ వలనే ఇంట్లో గౌరవం దక్కుతుందని ఎమ్మెల్యే షకీల్ అమీర్ అన్నారు.మండలంలోని నందిగాం, కోస్లి గ్రామాలలో పలు కార్యక్రమాలకు హాజరై మాట్లాడారు నందిగాం గ్రామంలో గొల్ల కురుమ కులస్తులకు 26 యూనిట్లను మంజూరు చేసి లబ్ధిదారులకు అందించారు. గ్రామంలో వర్షాకాలంలో మాటు కాలువ ద్వారా నీరు చేరి ఇబ్బందిగా మారుతుందని తెలపడంతో వెంటనే సాంక్షన్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వచ్చే నెల నుండి గృహలక్ష్మి పథకం ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు. నుండి నందిగామ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి, నల్ల పోచమ్మ ఆలయలకు మరియు సిసి రోడ్ నిర్మాణానికి మరో 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రామాలయ నిర్మాణానికి ఎండోమెంట్ ద్వారా 25 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కోస్లి గ్రామంలో 206 ఇంటి స్థలాల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పలు కుల సంఘల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగెం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇందూర్ హరీష్ సర్పంచ్ లు కోస్లీ లావణ్య కిషన్ రావు, నిలేష్ కుమార్, పార్టీ కన్వీనర్ నర్సింగ్ రావు, ఎంపీటీసీ ద్యావాడే లావణ్య సంజీవ్, ఉప సర్పంచ్ హరిత పోశెట్టి, తెడ్డు పోశెట్టి, ఎంపీటీసీ మీనా నవీన్ రాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని నటరాజ్ నృత్యానికేతన్, నాట్య గురువులు నారాయణ, మృణాళిని ల ఆధ్వర్యంలో కూచిపూడి నాట్యంలో మలేషియా దేశంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనపరిచినారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి నాట్యంలో ప్రతిభ కనపరిచిన సాయి శృతి, దేవాన్ష్ తనవి , సుదీప్తి, దీక్షిత, మృదుల తదితరులను అభినందించారు. ముందు ముందు తమ అత్యుత్తమ ప్రతిభతో మరింత ముందుకు దూసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థికసాయం అందజేస్తున్న సునీల్ యువసేన సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి గ్రామానికి చెందిన గడ్డం రేవంత్ కుటుంబ సభ్యులకు ఆరేంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. గత నెల స్నేహితులతో కలిసి అమీర్ నగర్ గ్రామ శివారులో గల వ్యవసాయ భూమిలో ఉన్న బావిలోకి ఈత కొట్టడానికి వెళ్లిన రేవంత్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించారు. కొన్ని రోజుల క్రితం ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపి, ధైర్యాన్ని కల్పించారు. ప్రస్తుతం వారి కుటుంబ అవసరాల దృష్ట్యా మృతుని కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. అట్టి ఆర్థిక సహాయం మొత్తాన్ని శుక్రవారం సునీల్ యువసేన సభ్యులు వారి కుటుంబానికి అందజేశారు.

అదనపు గదులను పరిశీలించిన జడ్పిటిసి

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు గదులను జడ్పిటిసి మేక విజయా సంతోష్, ప్రధానోపాధ్యాయులు రెహమాన్ శుక్రవారం పరిశీలించారు. జిల్లా పరిషత్ నిధుల నుంచి ఆరు లక్షల 50 వేల రూపాయలు మంజూరు అదనపు గదుల పనులు చేపట్టారన్నారు. నాణ్యతతో పనులను చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.



మాట్లాడుతున్న జడ్పీటీసీ

ఉపాధ్యాయ హక్కుల కోసం నిరంతరం పోరు : ఎస్‌టీయూటీఎస్

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఉపాధ్యాయల హక్కులకోసం పోరాడుతున్న సంఘం ఎస్టీయూ టీఎస్ అని, అప్పటి నిజాం ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్ టీయూటీఎస్) అని జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం స్టేట్ టీచర్స్ యూనియన్ 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్టీయూ భవన్‌లో పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘ వ్యవస్థాపకులు మగ్దుం మొయినుద్దీన్, అప్పటి నాయకులు అయిన కాళోజీ నారాయణరావు, జయ శంకర్‌సార్ చూపిన మార్గంలో నడుస్తూ ఉపాధ్యాయ సమస్యలపట్ల పోరాడుతూ పాఠశాలలను పరిరక్షించుకుంటామని సంఘనాయకులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం విద్యావ్యవస్థ పట్ల చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి సరికాదని, అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని అన్నారు. 317 బాధిత ఉపాధ్యాయులకు సత్వర న్యాయం చేయాలని, బదిలీలు,పదోన్నతుల పక్రియను జూన్ 13 తర్వాత చేపట్టాలని, పాఠశాలలో విద్య వాలంటీర్లను, పారిశుధ్య కార్మికులను తక్షణమే నియమించాలని, ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు బదిలీల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాకార్యదర్శి ధర్మేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, యాదగిరి, మల్లయ్య, పవన్ కుమార్, సురేందర్, గంగకిషన్, సనఉద్దీన్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

12న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి : ఐఎఫ్‌టియూ

నవతెలంగాణ-ఆర్మూర్

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి, క్రమబద్ధీకరించాలని జేఏసీ దశలవారీగా ఆందోళనకు పిలుపునిచ్చిందని, ఇందులో భాగంగా ఈనెల 12న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పంచాయతీ ఉద్యోగ, కార్మికులకు ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతి జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం పట్టణములోని మామిడిపల్లిలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 5న 17 డిమాండ్లతో పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర కమిషనర్ కు సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో 50వేల పంచాయతి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి, ఉద్యోగ ఉపాధి భద్రత కాపాడాలని, అందరికీ పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని యదావిధంగా కొనసాగించాలని అసెంబ్లీ తీర్మానం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు కాజా భాయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జెపి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు భానుచందర్, శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ ఛాంపియన్షిప్‌లో పతకాలు సాధించిన జక్రాన్‌పల్లి విద్యార్థులు



పతకాలు సాధించిన విద్యార్థులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అనంతపూర్‌లో ఆర్డిటి స్టేడియంలో ఈనెల 6నుండి 8వరకు జరిగిన 13వ జాతీయ మినీ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ చాంపియన్షిప్‌లో జక్రాన్‌పల్లి విద్యార్థులు పతకాలు సాధించారు. మర్కంటి నిఖిల్ చంద్ర, మర్కంటి నిహాల్ చంద్ర, పైడి అక్షిత్, కొటార్ మూర్ శ్రీనిత్, నట్టా భవ్య, పైడి మీతున, గన్న వర్షిని, బర్ల కీర్తన, దేశెట్టి రిషి ఆత్రేయలు ఉన్నారు. జక్రాన్ పల్లి క్రీడాకారులను సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సీఈవో ప్రవీణ్ అనౌకర్, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శోభన్ బాబు , జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, టీం కోచ్ లు కొత్తపల్లి రాజేందర్, సొప్పురి జోష్న , గన్న లక్ష్మణ్, భావన, మురళి, పైడి దిలీప్‌లు అభినందించారు.

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీబంధును ప్రకటించాలి

- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీ బంధును ప్రకటించాలని ఉమ్మడి జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు అబ్బగోని అశోక్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను అవమానించడమే కాకుండా బీసీ లలో ఉన్న కులాల మధ్యన చిచ్చు రగిలిస్తుందని తెలిపారు. బీసీ కార్పొరేషన్ కింద కేవలం లక్ష రూపాయలు మాత్రమే ప్రకటించడం సరైనదని కాదని, నాయి బ్రాహ్మణులకు, రజకులకు, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మేదరి, పూసల కులస్తులకు కనీసం నిత్యం కులవృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న వారికి కనీసం పనిముట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. బీసీలో దాదాపు 130 కులాలు ఉన్నాయని అందులో కేవలం 15 కులాలకు మాత్రమే లక్ష రూపాయలు ప్రకటించడం మిగితా కులాలను కించపరిచినట్టుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని తెలిపారు. కేవలం 10 రోజులు మాత్రమే గడువు ఇవ్వడం అనేది సరైనది కాదని అన్నారు. కుల ధ్రువీకరణ మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు రావాలంటే కనీసం 15 రోజులు పడుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఎన్నికల కోసమే బీసీలను వాడుకుంటుందని స్పష్టంగా తెలియ వస్తుందన్నారు. 2017లో 9 లక్షల మంది బీసీ కార్పొరేషన్ లోన్‌కు దరఖాస్తు చేసుకుంటే కేవలం 40వేల మందికి మాత్రమే 50వేలచొప్పున ఇచ్చారన్నారు. గతంలో అప్లై చేసినవి క్లియర్ చేయకుండా మళ్లీ ఈ కొత్త అప్లికేషన్స్ పెట్టుకోవాలనడం సరైన పద్ధతి కాదని డిమాండ్ చేశారు. కర్ణాటకలో లాగా బీసీలు అందరూ ఒకటై ప్రభుత్వాలను ఓడిస్తారని అన్నారు. దళిత బంధులాగే బీసీ బందు ప్రవేశపెట్టి బీసీలలో ఉన్న అన్ని కులాలకు చేరే విధంగా తెలంగాణ ప్రభుత్వం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరోబ మాట్లాడుతూ. ఇంజనీరింగ్, డిగ్రీ, ఐటిఐ చేసిన విద్యార్థులకు బీసీ ఇండస్ట్రియల్ లెవెల్‌లో 25శాతం గ్రామీణ పథకం కింద యూనిట్స్ ఇచ్చి నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భోజన పథకం రాష్ట్ర కార్మికుల సంఘం ప్రెసిడెంట్ ప్రేమ పావని మాట్లాడూతూ.. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కేవలం నిజామాబాద్ జిల్లాలోని ఎనిమిది కోట్ల రూపాయలు బిల్స్ పెండింగ్లో ఉన్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం బాల్కొండ నియోజకవర్గం అధ్యక్షులు దాసరి మూర్తి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి ఉమన్ జిల్లా అధ్యక్షులు వినోద్, శ్రావణ్, మైపాల్, అర్జున్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్‌కాకతీయతో చెరువులకు పూర్వవైభవం

- ప్రాజెక్టుల అనుసంధానంతో ఏడాదంతా నీరు
- బలోపేతమవుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ
- టీఎస్ ఆర్టిసి చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి
- ఊరురా చెరువుల పండగ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ రూరల్ మండలం కాలూరు గ్రామంలో మినీ ట్యాంక్ బండ్ చెరువు వద్ద తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఊరురా చెరువుల పండగ కార్యక్రమంలో గురువారం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మహిళలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న టీఎస్ ఆర్టిసి చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్మోహన్ కార్యకర్తలు మహిళలతో కలిసి బతుకమ్మ ఎత్తుకొని, చెరువు కట్టపై బతుకమ్మ ఆడి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ మండలంలో 29 చెరువులకు 10 కోట్ల రూపాయలతో సీఎం కేసీఆర్ సహకారంతో తూములను, కట్టలను, చెరువులను, పూడిక తీసి బాగు చేసుకోవడం వల్ల సాగునీరు గ్రౌండ్ వాటర్ పెరిగిందన్నారు. ఈ చెరువుకి కోటి నలభై ఏడు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయన్నారు. మరో మూడు చెరువులకు కోటి 35 లక్షల రూపాయలు వచ్చాయన్నారు. కాలూరు గ్రామానికి మన ఊరు మన బడికి 58 లక్షలు, కోటి 50 లక్షలు జన్నేపల్లి రోడ్డుకు ఇచ్చామన్నారు. కోటి 45 లక్షల రూపాయలతోటి గ్రామంలో కేటీఆర్ నిధులతో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఖానాపూర్ గ్రామంలోకోటి 75 లక్షల రూపాయలతోటి బస్తీ దవాఖానా నిర్మించుకున్నామన్నారు. ఐటి శాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. దానికి ఆయన స్థానికులంగా స్పందించి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. బిజెపి ప్రాంతపాలితాల్లో పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో సంక్షేమ పథకాలు లేవన్నారు. బిజెపి నాయకులు ఉచిత స్కీములు వద్దంటారని అన్నారు. ఎంపీ అరవింద్ కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడం తప్ప ప్రజలకు చేసింది శూన్యమని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పింఛన్ 4000 ఇస్తామని చెప్పాలి, లేదా రైతు బంధు 20వేలు ఇస్తామని చెప్పాలి, రైతు భీమా ఇస్తామని చెప్పాలన్నారు. అభివృద్ధి చేసే వారు ఎవరో.. మాటలు చెప్పేవారు ఎవరో.. చేసేవారు ఎవరో.. గమనించాలని ఆయన పేర్కొన్నారు. బిజెపి, కాంగ్రెస్ నాయకుల అబద్దాలు, మాయ మాటలను అస్సలు నమ్మవద్దని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జడ్పిటిసి శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ , ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ , స్థానిక నూనె డైరెక్టర్ ముష్కి సంతోష్ , కార్వా లలిత , మండల అధ్యక్షులు మధుకర్ రావు, సొసైటీ చైర్మన్ జితేందర్, మోహన్ , పవన్ , కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి గోపాల్ రెడ్డి, ఎంపిపి అనూష ప్రేమ్ నాయక్, వైస్ ఎంపిపి అన్నం సాయులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

- హాజరు కాని సర్పంచులు, అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా జరిగింది. శుక్రవారం డిచ్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి గద్దె భూమన్న అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని 34 గ్రామాలకు చెందిన ఒక్క సర్పంచ్ కూడా సమావేశానికి హాజరు కాలేదు. ఎంపిటిసీల్లో ఏడుగురు హాజరు కావడంతో సభకు అవసరం అయ్యే కోరం ఉందని సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. శాఖలకు చెందిన నివేదికను ఆ శాఖలకు చెందిన అధికారులు సభ దృష్టికి తెచ్చారు. ట్రాన్స్‌కో సిబ్బంది డబ్బులు ఇవ్వనిదే పనిచేయడం లేదని సాంపల్లి ఎంపిటిసి బిక్యనాయక్ తెలింపారు. సంబంధిత శాఖ ఏఈ సమాధానం ఇస్తూ అలాంటిది ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని, మరోసారి ఇలా జరగదని హామీ ఇచ్చారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి నెలా ఏసరుకు ఎంత వస్తుందో ఎంత మిగులుతుందో ప్రజా ప్రతినిధులైన సర్పంచులకు, ఎంపిటిసిలకు తెలపడం లేదని అమృతాపూర్ ఎంపిటిసి సాయిలు పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశం ఉందని తెలిసిన అయా శాఖలకు చెందిన అధికారులు రాకపోవడంతో వారందరికీ గైర్హాజరు వేసి నివేదికను జిల్లా పరిషత్ పరిషత్ సిఈఓ కు, కలెక్టర్ కు పంపడం జరుగుతుందని ఎంపీడీవో గోపి బాబు తెలిపారు. డిచ్ పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూలో పదవతరగతి ఫలితాల్లో 26 మంది విద్యార్థులకు గాను నలుగురు విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారని, మ్యాథ్స్ అధ్యాపకుడు లేక పోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో గ్రామాల వర్గీకరణ సమయంలో ఉపాధి కూలీలకు జాబ్ కార్డులు తొలగించారని, తిరిగి పలుమార్లు కూలీలు జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న రావడం లేదని పలువురు ఎంపిటిసిలు తెలిపారు ఈ సమస్యను పరిష్కరించి జాబ్ కార్డు అందజేసే విధంగా చూడాలని వచ్చే వర్షాకాలంలో ఉపాధి హామీలో కాలువల పరమతులు, తూముల వద్ద పనులు చేయించే విధంగా చూడాలని ఏపీవోకు ఎంపీటీసీ సాయిలు విన్నవించారు. మండల కేంద్రంలో తెలంగాణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబరాల కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హాజరు కావడంతో రెండు గంటల లోపే సమావేశం ముగించారు. సమావేశంలో ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.



పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని సింగంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాన్ని జడ్పిటిసి, ఎంపీపీతో కలిసి సర్పంచ్ శుక్రవారం భూమి పూజ చేశారు. జెడ్పిటిసి నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత గ్రామాలకు మహర్దశ వచ్చిందని, గ్రామాలకు కావలసిన నిధులతో పాటు గ్రామ కమటాలు, వైకుంఠ శ్మశాన వాటికలు, చెత్త సేకరించడానికి ప్రతి గ్రామానికి ట్రాక్టర్లు, సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, రూరల్ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కమల నరేష్ ఎంపీటీసీ రమేష్, సర్పంచ్ కోల గంగాధర్, పంచాయతీ కార్యదర్శి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్, జడ్పీటీసీ

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ (39) చెక్కులను తహసీల్దార్ శ్రీలత, జడ్పిటిసి నరేష్ శుక్రవారం పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి పథకం వల్ల బాల్య వివాహాలను నిర్మూలించ గలుగుతున్నామని అన్నారు. యువత వివిధ కార్పొరేషన్ నుండి తీసుకున్న రుణాలను సరైన మార్గంలో ప్రణాళిక బద్ధంగా ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, మంచిప్ప సర్పంచ్ ఇందూరు సిద్దార్థ, మండల్ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మోపాల్ ఎంపిటిసి ముత్తన్న, సర్పంచ్ కేతం రవి, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.